తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, జనవరి 18, 2025 | సంపుటి-1 సంచిక-37 పేజీలు - 09

The Largest Readers Local Digital





- ఆయన నీడలో మహా వృక్షాలుగా ఎదిగిన ఎందరో లీడర్లు
- కార్యకర్తల కోసం కదలివచ్చే నేత
- రెండు మార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎనలేని సేవలు
- పదివి ఇస్తే పార్టీకి కొండంత బలం
- నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిపై సిరి ప్రత్యేక కథనం

# రాజకీయ అజాత శత్రువు

## ముక్కుసూటితనం.. కల్మషం లేని వ్యక్తిత్వం

సుదీర్ఘ రాజకీయ అనుభవం.. ప్రజల అవసరాలను ముందెరిగి తీర్చే అభిమతం.. ముక్కుసూటి మనసత్వం.. కల్మషం లేని వ్యక్తిత్వం.. కార్యకర్తలను బిడ్డలుగా భావించే గొప్ప గుణం.. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సే పరమావధిగా భావించే నాయకత్వం నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సొంతం. తన పెదనాన్న విఠల్‌రెడ్డి దగ్గర రాజకీయ ఓనమాలు దిద్ది ఆతర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి బీఆర్ఎస్ తరుపు రెండు పర్యాయాలు గెలిచి నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం. మంజీరా నదిపై చెక్‌డ్యాముల నిర్మాణంతో మంజీరా పరివాహక ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు. రెండుసార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గానికి ఎనలేని సేవలందించిన మహోన్నతుడు. తాను ఎదుగుతూ నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు నివ్వడం పెద్దాయనకే సాధ్యమైంది. చాలామంది అభిమానులు తనను బాపు అంటూ అప్యాయంగా పిలుచుకుంటారు.. ఎంతోమంది కార్యకర్తలను పెద్ద లీడర్లుగా తీర్చిదిద్దిన మనసున్న మహారాజు చిలుముల మదన్ రెడ్డి పై సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.

సిహెచ్.రవిగౌడ్, (కౌడిపల్లి-సిరిన్యూస్)

4&5లో..



# గిరిజనులకే భూములు దక్కాలి

### ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములు లాక్కుంటారా

- అక్రమంగా పెత్తందారులకు కట్టబెట్టాలని చూస్తే ఊరుకోం
- కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇవ్వాలని చూస్తుంది
- వెంటనే సంబంధిత ప్రొసీడింగ్స్ ని ఆపాలి
- ఇందులో పోలీసులకు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది
- గోడలను తొలగించి భూములను పునరుద్ధరించాలి
- మెదక్ ఎంపీ రఘునందర్ రావు డిమాండ్

వివరాలు 9లో



8

# పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

- సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలి
- ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలి
- అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీచేసిన కలెక్టర్

# కందులకు మద్దతు ధర అందిస్తున్నాం

- ప్రభుత్వం రూ. 7550లు ఇస్తుంది
- సన్నవడ్లకు రూ. 500బోనస్ ఇచ్చాం
- జనవరి 26 నుండి రైతుభరోసా అమలు
- భూమిలేని ఉపాధి కూలీలకు రూ. 12 వేలు ఇస్తాం
- కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం
- కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం

8



# అధిష్టానం ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తా



2

- ఉద్యమకాలం నుంచి నిరంతరం ప్రజల్లో ఉంటున్నా..
- పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశా..
- రాష్ట్రంలో పాలన ఆశాజనకంగా లేదు
- సిరి న్యూస్ ప్రతినిధితో మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ ముఖాముఖి

సిరి ఇంటర్వ్యూ personal touch

# అధిష్టానం ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తా..



- ప్రజలకు నా నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉంది
- పోటీచేస్తే కచ్చితంగా విజయం సాధిస్తా..
- ఉద్యమకాలం నుంచి నిరంతరం ప్రజల్లో ఉంటున్నా..
- పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశా..
- అందుకే నాలుగు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు
- నా సేవలను గుర్తించే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించారు
- రాష్ట్రంలో పాలన ఆశాజనకంగా లేదు
- సిరి న్యూస్ ప్రతినిధి'తో మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ ముఖాముఖి



(కొత్త గంగాధర్)

**వెల్దుర్తి, జనవరి 17(సిరి న్యూస్) :** నేను ఉద్యమ నాయకుడిని, వెల్దుర్తి మండలంలో 23 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేశా. నాపై, నా నాయకత్వంపై ప్రజలకు, పార్టీ అధిష్టానానికి పూర్తి విశ్వాసం ఉంది. అందుకే నాకు నాలుగు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వడం తోపాటు.. మెదక్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. పార్టీ అధిష్టానం ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆదేశిస్తే ఖచ్చితంగా.. పోటీచేస్తా.. గెలుస్తా. ఎందుకంటే నేను ప్రజలకు అందుబాటులో ఉంటాను. సమస్యలు వస్తే ముందుంటానని వెల్దుర్తి మండల ప్రజలకు తెలుసు. అందుకే వారు నన్ను గెలిపించుకుంటారని సిరి ప్రతినిధితో ముఖాముఖిలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ పలు ఆస్తకికర విషయాలు వెల్లడించారు.

**సిరి ప్రతినిధి: మీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైంది?**

**కృష్ణ గౌడ్:** 2001 వ సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో ఫౌండర్ మెంబర్ గా బాణాపురం మధుసూదన్ రెడ్డి సూచనలతో రాజకీయ ప్రవేశం చేశాను.

**సిరి ప్రతినిధి: 23ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిలో మీపాత్రను ఎలా ఉంది?**

**కృష్ణ గౌడ్ :** 23ఏళ్లుగా పార్టీ అభివృద్ధికోసం శక్తివంచన లేకుండా కృషిచేశాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఏ అభ్యర్థిని పెట్టినా వారి గెలుపుకోసం విశేష కృషి చేశాను. ప్రతి ఎన్నికను చాలెంజ్ తీసుకునే వాన్ని.. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవాడిని. ఇక్కడ ప్రజల ఆశీస్సులతో మూడుసార్లు మా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నాం.

**సిరి ప్రతినిధి: 23ఏళ్లుగా బిఆర్ఎస్ పార్టీలో చేస్తున్నారు. మీకు పార్టీలో తగిన గుర్తింపు లభించిందా..?**

**కృష్ణ గౌడ్:** పార్టీకి , పార్టీ పెద్దలు నాపై మంచి అభిప్రాయంతో పాటు, అపారమైన నమ్మకం ఉంది. నాలుగు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షునిగా చేసే అవకాశం కల్పించారు. ఒకసారి మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమించారు.కవిత, కేటీఆర్, హరీష్‌రావు, కేసీఆర్‌లు కూడా నా నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారు. అందుకే నాకు వారి నుంచి పూర్తి సహకారం అందింది. ఇప్పటికీ కూడా అందుతుంది.

**సిరి ప్రతినిధి: ప్రస్తుత ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయం**

**కృష్ణ గౌడ్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశాజనకంగా లేదు.. ఇస్తామన్నా రైతు భరోసా ఇప్పటికి ఇవ్వలేదు .పెంచుతామన్న పింఛన్లు కూడా ఇంకా పెంచలేదు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల ఊసే లేదు. పెంచుతామన్న కళ్యాణ లక్ష్మి తులం బంగారం అది కూడా లేదు. మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని చెప్పడానికి ఇవన్నీ మోసాలు సరిపోవా..

**సిరి ప్రతినిధి : మీ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తదని మీరు భావిస్తున్నారా..**

**కృష్ణ గౌడ్:** మాది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ పార్టీ. 60 సంవత్సరాల చీకటిని జయించి పది సంవత్సరాలు నలువైపుల అభివృద్ధిని చేసి చూపించిన 2014 అధికార బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అంటే బాధ్యతను తెలిపి అన్ని వర్గాలకు మేలు చేస్తూ రైతులను తమ కన్న బిడ్డల్లా చూసుకొని రెండు పంటలకు రైతుబంధు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి పథంలో నడిపిన ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం. అదంతా ప్రజలకు తెలుసు.రాజకీయాల్లో ఒడిదుడికులు సహజం. 10ఏళ్లు మేము చేసిన అభివృద్ధిపై విశ్వాసం ఉన్నప్పటికీ.. ప్రజలు కొన్ని సందర్భాల్లో మార్పు కోరుకుంటాను. అందుకే 2023 ఎన్నికల్లో ఓడిపోయాం. కేసీఆర్ ప్రభుత్వం పోయిన తర్వాత ప్రజలకు అర్థమైంది. రేవంత్ రెడ్డిని ఎన్నుకొని ఎంత పొరపాటు చేశామో.. 2028లో మళ్లీ అధికారంలోకి వస్తాము. తిరుగులేదు. ఇప్పుడు పోటీచేసినా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపిస్తారు.

**సిరి ప్రతినిధి : మీకు ఈసారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన ఉందా? బి ఆర్ ఎస్ పార్టీలో మండల పార్టీ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా 8 సంవత్సరాలు చేసిన మీకు ఈసారి పార్టీ పెద్దలు స్థానిక ఎన్నికల్లో మీకు అవకాశం కల్పిస్తే మీరు ఏ విధంగా సంతోషపడతారు**

**కృష్ణ గౌడ్:** 2001 నుండి తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎన్నో ఊడిదడుకులు ఎన్నో అవమానాలు, ఎన్నో బందులు ఎన్నో రాస్తారోకలు, ఒక్కొక్కసారి అరెస్టులు, మరొకసారి లాఠీ దెబ్బలు తిన్నాం. ఆ రోజుల్లోనూ ఉమ్మడి వెల్దుర్తి మండలం లో పది సంఖ్యతో మొదలైన ఉద్యమ పార్టీ ఎదుటివారు మమ్మల్ని చూస్తూ హేళన చేసిన రోజులు నుండి ఎవ్వరికి తలవంచక మండలంలో పోరాడి ప్రజలను చైతన్యవంతులుగా చేసి మూడుసార్లు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకున్నాం. పార్టీ కోసం, మండల ప్రజల కోసం నిరంతర కృషి చేస్తున్న నాకు పార్టీ నాయకత్వం ఏ బాధ్యతలు అప్పగించినా.. మీరు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఆదేశిస్తే ఖచ్చితంగా పోటీ చేస్తా.. విజయం సాధిస్తా.. అందులో సందేహం లేదు..

**సిరి ప్రతినిధి : వెల్దుర్తి మండలంలో స్థానిక ఎన్నికల్లో మీరు ఒకవేళ పోటీ చేస్తే మిమ్మల్ని ప్రజలు ఎందుకు గెలిపించాలి అంటే మీరు ఏమంటారు?**

**కృష్ణ గౌడ్:** ఉద్యమం నుండి వచ్చిన నాయకునిగా ప్రజల మంచి చెడు లు అన్ని నాకు తెలుసు. అవినీతి లేని స్వార్థం లేని వ్యక్తిగా మండల ప్రజల్లో నాకు గుర్తింపు ఉంది. సమస్య వస్తే నేను ముందు నిలబడతానని మండల ప్రజలు నమ్ముతారు. నా హార్డ్ వర్క్, పార్టీ ప్రతినిధిగా కూడా బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో మండల అభివృద్ధి కోసం కృషి చేశా. అదంతా ప్రజలకు తెలుసు. అందుకు వారికి నాపై విశ్వాసం ఉంది. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తా. ఎప్పుడు ప్రజలతో ఉంటానని నమ్మకం ప్రజల్లో ఉంది. అందుకే వారు నన్ను గెలిపిస్తారని నా విశ్వాసం.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు చేయాలి



### బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్

**అందోల్, జనవరి 17 (సిరి న్యూస్):** ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తే ఉద్యమిస్తాన్ని ఆటో డ్రైవర్ యూనియన్ బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ అన్నారు.బి యంయస్ అనుబంధ తెలంగాణ ఆటో&ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో జోగిపేట బస్ స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిపిటియంయం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి బియంయస్ జండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ప్రతినిధులు యం.డి హాబీబ్, శ్రీధర్ రెడ్డి బియంయస్ జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి, కార్యదర్శి పి.మోహన్ రెడ్డి మరియు బియంయస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శంకర్, జోగిపేట ఆటో యూనియన్ నాయకులు బాబుల్, జాఫర్, తాజ్ భాయ్, ఆబెద్, విజయ్, సత్యనారాయణ,రవీందర్, వాహెద్, గోవర్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథి రవిశంకర్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన తెలంగాణ లో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అయ్యాయని , అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక బాధలు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు.రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు బియంయస్ ద్వారా ఆటో డ్రైవర్లకు 15 లక్షల బీమా సౌకర్యం కలుగచేయడానికి త్వరలో బీమా శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరిస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి, జనవరి 17 ( సిరి న్యూస్ ):** నారాయణఖేడ్ గిరిజన (బాలుర) ఆశ్రమ పాఠశాల యందు , గణితం -1 సబ్జెక్టులు బోధించుటకు అకాడమిక్ ఇన్స్పెక్టర్ల గా పనిచేయుటకు అరుణ్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. డిగ్రీతోపాటు బి, ఎడ్ టెట్ పేపర్ 1,2, ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు అని మరియు అనుభవం కలిగిన స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. మరిటా ఆధారంగా ఎంపిక చేయబడును అని ఆసక్తిగల అభ్యర్థులు 27- 1- 25 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం సంప్రదించగలరు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

**సంగారెడ్డి, జనవరి 17 ( సిరి న్యూస్ ):** తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్ ఆర్ బి ఎస్ఎస్సి & బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్స్ కు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని 15-02-25 నుండి బీసీ స్టడీ సర్కిల్, సంగారెడ్డి నందు వంద రోజులు శిక్షణ నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి , ప్రవీణ్ తెలిపారు.అర్హులైన సంగారెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అభ్యర్థులు ఆన్లైన్లో వెబ్సైట్ www,tgbcstudycicrle, cgg,govt in ద్వారా తేదీ 12-02-25 నుండి 09-02-25 వరకు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రణీత్ తెలిపారు. మరిన్ని వివరాలకు 08455-277015, 994959299 నెంబర్లను లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో వెలుగు ఆఫీస్ క్యాంపస్ బైపాస్ రోడ్, సంగారెడ్డి నందు ఆఫీస్ వేళలో నేరుగా సంప్రదించాలన్నారు.

# నాణ్యమైన పాల ఉత్పత్తితో ప్రజలకు ఆరోగ్యం

### ఉమ్మడి మెదక్ జిల్లా ఈవో డాక్టర్ రాంజీ



**హత్నూర, జనవరి 17 సిరి న్యూస్:** పాడి పశువు రైతులు నాణ్యమైన పాల ఉత్పత్తితో ప్రజల ఆరోగ్యం ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఈవో డాక్టర్ రాంజీ అన్నారు. హత్నూర మండల పరిధిలోని చింతలచెరువు గ్రామంలో పశు గుణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాడి పశువుల పాల ఉత్పత్తి పై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్ జిల్లా ఈవో డాక్టర్ రాంజీ హాజరయ్యారు. పాడి పశువు రైతులు స్వచ్ఛమైన పాలను అందించి విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతి వెంకట్ సాయి కుమార్, రెండవ బహుమతి శ్రీకాంత్, మూడవ బహుమతి వీరేశం లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పాడి పశువు రైతులు లేదా దూడలకు నెలకు ఒకసారి క్రమం తప్పకుండా ఆరుమాసాలు నట్టల నివారణ మందులు ఇవ్వడంతో నేటి దూడలే రేపటి పాడి పశువులుగా ఎదిగి రైతులకు ఆర్థిక భరోసానిస్తుందన్నారు. అనంతరం డాక్టర్ హేమలత మాట్లాడుతూ గోపాల మిత్రుల యొక్క సేవలు వినియోగించుకొని పాల ఉత్పత్తి మెరుగుపరుచుకోవాలని సమయానికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్స్ హెచ్ అర్జునయ్య, జి నాగేష్, బి సుధాకర్, మొయినుద్దీన్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు వర్తింప జేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



**హత్నూర, జనవరి 17 (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి వర్తించేలా సంక్షేమ పథకాల జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం హత్నూర మండలం గుండ్ల మాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల సర్వేలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా జాబితాలో పేర్కొన్న వివిధ పథకాలను లబ్ధిదారుల ఇంటి వద్దనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో సర్వేచేసి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు లబ్దిదాల ఎంపిక ప్రభుత్వ నిబంధనలనకు లోబడి పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.వారి వెంట తాహసిల్దార్ ఫర్హీన్ షేక్, ఎంపీడీవో శంకర్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు,ఎంపీవో యూసుఫ్,ఆర్ ఐ శ్రీనివాస్, సర్వాయర్ శ్రీనివాస్, నాయకులు శశిధర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వైభవంగా శ్రీ శీతల నల్ల పోచమ్మ

# ఆలయ వార్షికోత్సవాలు

**నర్సాపూర్ జనవరి 17 (సిరి న్యూస్):** నర్సాపూర్ పట్టణంలో శ్రీ శీతల మాత ( నల్లపోచమ్మ ) దేవాలయ నవమ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యేతో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ నయీమ్ ఉన్నారుఅనంతరం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త,నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నరేష్, సతీష్,రాజు యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



# రాజకీయ అజాత శత్రువు

## ముక్కుసూటితనం.. కల్మషం లేని వ్యక్తిత్వం



సుదీర్ఘ రాజకీయ అనుభవం..ప్రజల అవసరాలను ముందెరిగి తీర్చే అభిమతం..ముక్కుసూటి మనసత్వం.. కల్మషం లేని వ్యక్తిత్వం.. కార్యకర్తలను బిడ్డలుగా భావించే గొప్ప గుణం.. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సే పరమావధిగా భావించే నాయకత్వం నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సొంతం. తన పెదనాన్న విఠల్‌రెడ్డి దగ్గర రాజకీయ ఓనమాలు దిద్ది ఆతర్వాత రాజకీయాల్లోకి అడుగుపెట్టి బీఆర్ఎస్ తరుపు రెండు పర్యాయాలు గెలిచి నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం. మంజీరా నదిపై చెక్‌డ్యాముల నిర్మాణంతో మంజీరా పరివాహక ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు. రెండుసార్లు ఎమ్మెల్యేగా నర్సాపూర్ నియోజకవర్గానికి ఎనలేని సేవలందించిన మహోన్నతుడు. తాను ఎదుగుతూ నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు నివ్వడం పెద్దాయనకే సాధ్యమైంది. చాలామంది అభిమానులు తనను బాపు అంటూ అప్యాయంగా పిలుచుకుంటారు..ఎంతోమంది కార్యకర్తలను పెద్ద లీడర్లుగా తీర్చిదిద్దిన మనసున్న మహారాజు చిలుముల మదన్ రెడ్డి పై సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.


సిహెచ్.రవిగౌడ్,
(కౌడిపల్లి-సిరిన్యూస్)




- ఆయన నీడలో మహా వృక్షాలుగా ఎదిగిన ఎందరో లీడర్లు
- కార్యకర్తల కోసం కదలివచ్చే నేత
- రెండు మార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ఎనలేని సేవలు
- పదివి ఇస్తే పార్టీకి కొండంత బలం
- నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిపై సిరి ప్రత్యేక కథనం

## ప్రజా శ్రేయస్సే పరమావధిగా..

నర్సాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికి 15 పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా 8సార్లు కాంగ్రెస్ గెలుపొందగా.. 5 పర్యాయాలు సిపీఐ, రెండు పర్యాయాలు బీఆర్ఎస్ పార్టీ గెలుపొందింది. 67 ఏళ్ల చరిత్ర ఉన్న నర్సాపూర్ నియోజకవర్గంలో ఎప్పుడూ జరగని అభివృద్ధి చిలుముల మదన్ రెడ్డి హయాంలో జరిగిదంటే అతిశయోక్తి కాదు. పెద్దనాన్న విఠల్‌రెడ్డి దగ్గరనుంచి రాజకీయ నేర్చుకున్న మదన్‌రెడ్డి నర్సాపూర్‌లో మంచి పట్టుసాధించారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా నర్సాపూర్‌ను ప్రగతిపథంలో పరుగులు పెట్టించారు. ఆయన హయాంలోనే నర్సాపూర్ అభివృద్ధికి రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా నిలిచింది. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ, జిల్లా మంత్రి హరీశ్‌రావు సహకారం, ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి కృషితో అభివృద్ధి బాట పట్టింది. సంక్షేమం, అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుండడంతో నర్సాపూర్‌లో ప్రగతి పరుగులు తీసింది. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డలున్న ఇండ్లల్లో కల్యాణలక్ష్మితో పెండ్లిబాజాలు మోగాయి. కంటివెలుగు మసక బారిన కండ్లల్లో కంటి వెలుగులు ప్రసరించాయి.రైతు బంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ రైతు కుటుంబాల్లో భరోసానిచ్చాయి. ఎన్నో ఏండ్ల కలైన ఆర్టీసీ డిపో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. మంజీరా, హల్దీ వాగులపై చెక్‌డ్యామ్‌లను నిర్మింపజేసి వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచారు. ప్రతి గ్రామం, తండాలకు మిషన్ భగీరథ నీటిని అందించి మహిళల కండ్లల్లో సంతోషాన్ని నింపారు. దళిత ప్రజలకు దళితబంధు పథకాన్ని చేరువ చేసి వారి ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశారు. రైతుల సమస్యలను నివృత్తి చేయడానికి రైతు వేదికలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి నాంది పలికారు. ఇలా ఇంకా ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులతో నర్సాపూర్ నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకెళ్లడంలో మదన్‌రెడ్డి పాత్ర ఎనలేనిది.



## మదన్‌రెడి హయాంలో నర్సాపూర్ ప్రగతి జోరు..

రైతుల సందేహాలు నివృత్తి చేసేందుకు నియోజకవర్గవ్యాప్తంగా 25 రైతు వేదికలను నిర్మింపజేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో 1, మండల పరిధిలో 4 అందుబాటులోకి తెచ్చింది. శివంపేట్ మండలంలో 4, కొల్చారం మండలం 5, వెల్దుర్తి మండలం 6, కౌడిపల్లి మండలం 3, చిలిపిచెడ్ మండలంలో 2 ఏర్పాటు చేశారు. సాగునీటికి ఇబ్బందులు రాకుండా రూ.67.44 కోట్లతో మంజీరా నది, హల్దీవాగులపై చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి నుంచి వెల్దుర్తి మండలం మంగళ్‌పర్తి వరకు 44 కిలో మీటర్ల వరకు కాళేశ్వరం కాల్వ నిర్మాణ పనులు చేపట్టారు.మిషన్ భగీరథ ద్వారా రూ.110 కోట్లు వెచ్చించి 248 వాటర్ ట్యాంకులు నిర్మించి, 800 కి.మీ దూరం పైప్‌లైన్లు వేసి ఇంటింటికీ తాగునీటిని అందించారు. గ్రామ పంచాయతీలే కాకుండా గిరిజన తండాలకు సైతం మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు. రూ. 50లక్షలతో ఏరియా దవాఖానలో ఆక్సిజన్ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చారు. మున్సిపాలిటీలో రూ.2కోట్లతో ఇంటిగ్రేటెట్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం చేయించారు. అడవుల శాతాన్ని



పెంచి వాటిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్‌ను నిర్మించారు. స్థానికులే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పార్క్ అందాలను వీక్షిస్తున్నారు. పర్యాటకులు బస చేయడానికి మదన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.3 కోట్లతో కాటేజీలను నిర్మించారు. దీంతో పర్యాటకుల తాకిడి పెరిగి, నర్సాపూర్ పట్టణం పర్యాటక కేంద్రంగా మారింది. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో రూ. రూ.69.41 కోట్లు బీటీ రోడ్ల నిర్మాణం చేయించారు. రూ.6.7 కోట్లతో బీటీ రోడ్ల పునరుద్ధరించారు. నర్సాపూర్ మండల పరిధి కోక్యాతండా నుంచి హత్నూరా మండలం దౌలాపూర్ వరకు 5 కి.మీటర్ల దూరం రూ.2.80 కోట్లతో బీటీ రోడ్డు నిర్మించారు. అంతేగాకుండా శివ్వంపేట్ మండలంలోని చిన్న గొట్టిముక్ల నుంచి తూప్రాన్ మండలం మనోహరాబాద్ వరకు రూ.2.56 కోట్ల వ్యయంతో రెండు వరుసల రోడ్డును నిర్మించారు. నర్సాపూర్ నుంచి కుకునూర్, వెల్దుర్తిని కలుపుతూ తూప్రాన్ వరకు 41 కి.మీటర్ల దూరం రూ.40 కోట్లతో డబుల్ రోడ్డును నిర్మించి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చారు. రూ.4 కోట్లతో దుంపలకుంట నుంచి రంగంపేట్ వరకు 4.5 కి.మీ దూరం డబుల్ రోడ్డును ఏర్పాటు చేశారు రూ. 23 కోట్లతో నాగుల్‌దేవులపల్లి నుంచి చిల్కూల్ వరకు 14 కి.మీ దూరం రెండు వరుసల రోడ్డు నిర్మాణం చేశారు. నర్సాపూర్, శివ్వంపేట్, మాసాయిపేట్, కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాల్లో దళితబంధు పథకం కింద 98 కుటుంబాలు లబ్ధిపొందాయి.

## ఆయన నీడలో ఎదిగిన లీడర్లు...

మదన్ రెడ్డికి కార్యకర్తలంటే ప్రాణం. తన నియోజకవర్గంలో పార్టీ వార్డు ఇంచార్జి నుంచి జిల్లా స్థాయి లీడర్లవరకు అందరినీ ఒకే దృష్టితో చూసే వారు. కార్యకర్తలకు సమస్య వచ్చిందంటే తాను ముందుండేవారు. ఆయన నీడలో ఎందరో కార్యకర్తలు సర్పంచ్‌లుగా, ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, మండలాధ్యక్షులుగా వివిధ పదవులు చేపట్టారు. సహజంగా రాజకీయాల్లో తన కింద స్థాయి నాయ కుల ఎదుగుదల ఓర్చేగుణం ఉండదు. కానీ, మదన్ రెడ్డి అందుకు విరుద్ధం. మదన్ రెడ్డి దగ్గర రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కొందరు నేతలు ఆయనతో సమానంగా, ఆయన మీద పోటీచేసే స్థాయిలో ఎదిగారంటే.. ఆ గొప్పతనం మదన్‌రెడ్డిది అనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. పంచాయితీలకు, మండల పరిషత్‌లకు విరివిగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేయించేవారు. దీంతో వారు ఆర్థికంగాకూడా వృద్ధి సాధించారు.



## పదవిలో ఉంటే మరింత బలోపేతం...



మదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ఆ పార్టీ మరింత బలోపేతం అయింది. పార్లమెంట్ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు ఆధిక్యత రావడం మదన్‌రెడ్డి ప్రభావమే. ఆయన కు ప్రస్తుతం కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇస్తే నియోజ కవర్గంలో పార్టీకి మరింత బలం చేకూర్చడమే కాకుండా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని కార్యక ర్తలు భావిస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం సైతం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.


## తెలంగాణ ఏర్పడ్డాక తొలి బస్ డిపో...

2018కు ముందు నర్సపూర్ నియోజకవర్గ కేంద్రం నుంచి దూరప్రాంతాలకు వెళ్లాలనుకుంటే వేరే ప్రాంతాలకు వెళ్లి బస్సులు ఎక్కాల్సి వచ్చేది. ఇక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రావాలంటే నరకయాతన పడేవారు. గ్రామాలకు బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించాల్సి వచ్చేది.

ఈనేపథ్యంలో ఇక్కడ ప్రజల కష్టాలను గమనించిన నాటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఎలాగైనా నర్సాపూర్ లో బస్ డిపో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. 1998లోనే టీడీపీ ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా ఉన్న కేసీఆర్ నర్సాపూర్ లో ఆర్టీసీ డిపో కోసం 5 ఎకరాల స్థలంలో శంకుస్థాపన చేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా డిపో నిర్మాణం నోచుకోలేక పోయింది. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రాగా, నర్సాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రిగా ఉన్న సునీతాలక్ష్మారెడ్డి కృషితో అప్పటి రవాణాశాఖ మంత్రి చిన్న డిపో ఏర్పాటుకు హామీ ఇచ్చారు. అది కూడా అమలుకు నోచుకోలేదు.ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి డిపోను తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. 2018లో సీఎం



కేసీఆర్ మెదక్ కు వచ్చిన సందర్భంగా మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చొరవతో డిపో విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. డిపో నిర్మాణానికి సీఎం కేసీఆర్ ఆమోదం తెలుపుతూ అప్పటికప్పుడు రూ.10 కోట్లు మంజూరు చేశారు. దీంతో 2018 జూలైలో అప్పటి రవాణాశాఖ మంత్రి మహేందర్ రెడ్డి, మంత్రి హరీశ్ రావు ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో బస్ డిపోకు శంకుస్థాపన చేశారు. కరోనా కష్టకాలాన్ని దాటుకుని డిపో నిర్మాణం చేపట్టడంలో నాటి ఎమ్మెల్యే కృషి ఎనలేనిది. కరోనా ప్రభావం తగ్గిన తర్వాత నాటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి డిపో విషయమై ఉన్నతాధికారులతో పాటు మంత్రి హరీశ్ రావుతో పలుమార్లు చర్చించారు. డిపోను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆర్టీసీ ఉన్నతాధికారులకు సూచించారు. ఎట్టకేలకు అందరి సహాయ సహకారాలతో డిపో నిర్మాణం పూర్తి చేయించారు. 2022 జూన్ 8న మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ డిపోను ప్రారంభించారు. 15 బస్సులతో 50 మంది సిబ్బందితో ప్రత్యేక రాష్ట్రంలో ఏర్పడిన మొట్టమొదటి డిపోగా నర్సాపూర్ డిపో చరిత్రలో నిలిచింది.





# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**జిన్నారం జనవరి 17 (సిరి న్యూస్):** జిన్నారం మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. జిన్నారం కొడకంచి కొర్లకుంట సోలక్పల్లి వావిలాల జంగంపేట రాళ్లకత్వ గ్రామాల్లో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులపై ఎప్పటికప్పుడు సమస్యలను సేకరించి ప్రభుత్వం తరపున గ్రామలలో నాయకులతో కలిసి పార్టీలకు అతీతంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాలొన్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ శ్రీకాంత్ రెడ్డి వడ్డే కృష్ణ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

## కార్యాలయంలో కూరగాయలు నాటిన ఎంపీడీవోను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



టఎంపీడీవో కార్యాలయంలో కూరగాయలు నాటిన ఎంపీడీవోను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గుమ్మడిదల రూరల్ జనవరి17 సిరి న్యూస్ పటాన్ చెరువు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండల కేంద్రంలో 40 లక్షల రూపాయలు ఎన్ఆర్జిఎస్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుసాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ ఎంపీపీ సద్ది విజయభాస్కర్ రెడ్డి నక్క వెంకటేశం గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నరసింహారావు సురభి నాగేందర్ గౌడ్ సురభి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు ఆలేటి శ్రీనివాస్ రెడి అభిషేటి రాజశేఖర్ మద్దుల బాల్రెడ్డి దేవేందర్ రెడ్డి హుస్సేన్ బాలకృష్ణారెడ్డి, తుపాకుల రాజు, మొగులయ్య, ఆంజనేయులు యాదవ్, రమేష్, లక్ష్మణ్, వినోద్ గౌడ్ శేఖర్ గౌడ్, ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో ఈవో ఏడి తదితరులు పాల్గొన్నారుఎంపీడీవోను అభినందించిన ఎమ్మెల్యే.. ఎంపీడీవో ఆఫీస్ లలో ఎక్కడ చూసినా పెద్ద పెద్ద చెట్లు ఏవేవో మొక్కలు పెడుతూ ఉంటారు కానీ గుమ్మడిదల మండలంలలోని ఎంపీడీవో ఆఫీస్ లో ఉమాదేవి ప్రత్యేకంగా గార్డెన్ పెట్టకుండా ఆకుకూరలు పెంచింది. అందులో 8 రకాల ఆకుకూరలు పెట్టించింది. ఈసందర్భంగా ఆమెను ఎమ్మెల్యే అభినందించారు. . ఇలాంటి ఎంపీడీవో ఉమాదేవి ఎక్కడ ఉన్నా ఆఫీసు పరిశుభ్రంగా ఉంటుందన్నారు.

## ఎమ్మెల్సీ మల్లన్నను

# కలిసిన బండారి గంగాధర్



**శివంపేట్, జనవరి 17(సిరిన్యూస్):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని శివంపేట మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, శంభుని రాజకుమార్ గౌడ్, సూరారం స్వామి పాల్గొన్నారు.

## సిపిఎం మహాసభలను

# విజయవంతం చేయాలి

**రామయంపేట, జనవరి 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో జరగనున్న సిపిఎం 4వ మహా సభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో రామాయంపేట పట్టణంలో సిపిఎం పార్టీ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన రైతులకు రుణమాఫీ సరిగ్గా చేయడం లేదన్నారు. గ్రామాలలో జిల్లాలో కార్మికులకు కనీస వేతనాలు కూడా పెంచడం లేదన్నారు.వీటన్నిటి విషయంలో నిరుపేదల ప్రజల కోసం సంగారెడ్డి జిల్లాలో ఈనెల 25 నుండి 28 వరకు మూడు రోజుల పాటు జరిగే సిపిఎం మహా సభలను జిల్లాలోని కార్మికులు, కర్షకులు,నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వమించాలి

## రేషన్ కార్డుల సర్వే పరిశీలించిన జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య



**రామయంపేట, జనవరి17 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో భాగంగా శుక్రవారం రేషన్ కార్డుల సర్వే కార్యక్రమం కొనసాగింది. అందులో భాగంగా కోనాపూర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డుల రీ వెరిఫికేషన్ ఇంటింటికి తిరిగి అధికారులు చేస్తున్న సర్వేను జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరుపేద ప్రజలకు రేషన్ కార్డు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు.ఈ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు




## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు
# మద్దతు ప్రకటించిన తపస్..

**రామాయంపేట, జనవరి 17(సిరి న్యూస్) :** రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్ లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో పోటీ చేసేందుకు
# సగరులు సమాయత్తం కావాలి

### మెదక్ జిల్లా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు



**రామాయంపేట, జనవరి 17 (సిరి న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా సగర సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం శుక్రవారం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం సమీపంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు సంధిలా సాయిలు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శేఖర్ సగర మాట్లాడుతూ రాజకీయంగా ముందడుగు వేయనంత కాలం ఆర్థికంగా వెనుక బాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంలో మొదటి అడుగు స్థానిక సంస్థల ఎన్నికలేనని, సగరులు ఉన్న ప్రతి గ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా తప్పకుండా పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో 21 మంది తో కార్యవర్గ విస్తరణ చేపట్టారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లు బంగారి ఆంజనేయులు సగర, రవి సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, కోశాధికారి ధ్యాప బాలకిషన్ సగర, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారపు యాదగిరి సగర. తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రామాయంపేట జనవరి 17 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా నార్సింగ్ మండల పరిధిలో ని నర్సంపల్లి చిన్న తండాలో ఐదు లక్షల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను, నర్సంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, వల్లూరు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులనుఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. అధికారులు అధికార పార్టీ కి కొమ్ము కాస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సబిత. మాజీ జడ్పీటీసీ సభ్యులు బాణాపురం కృష్ణారెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ సుజాతా. మాజీ సర్పంచ్ బామ్మగారి భారతమ్మ సత్యం, చత్రియ నాయక్.ఆనందాస్ మహేశ్వరి నరేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి బాబు . భూపతిరాజు,రోమాల రాజు వహీద్ పాషా,నాయక్. కాలేరు యోగి. ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు

## చెడు వ్యసనాలకు
# యువత గురికావొద్దు

### కళాజాత ద్వారా అవగాహన



**రామయంపేట, జనవరి 17 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజాంపేట, నందగోకుల్ గ్రామాలలో పౌర సంబంధాల కళాజాత బృందం ద్వారా రోడ్డు ప్రమాదానికి గురవుతు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అ దేవిద ంగా గంజాయి మత్తులో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువతరం మారాలని మరియు ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సారధికళాకారులచే మాట,పాటలతో కార్యక్రమం నిర్వహించారు. యెల్ల సిద్దులు: టీమ్ లీడర్ కారంగుల మాధవి శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య,సందుర్ల శేఖర్ జింక దేవదాస్.టెక్మాల్ విజయ లక్ష్మి,ఆస రామారావు,కమ్మరి నరసయ్య,తుమ్మల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కందులకు మద్దతు ధర అందిస్తున్నాం

- ప్రభుత్వం రూ.7550లు ఇస్తుంది
- సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం
- జనవరి 26 నుండి రైతు భరోసా అమలు
- భూమిలేని ఉపాధి కూలీలకు రూ.12 వేలు ఇస్తాం
- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుంది
- కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం
- కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం




**సిద్దిపేట, జనవరి 17 సిరి న్యూస్:** కందులకు మద్దతు ధర రూ.7550 అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం నాఫెడ్ / టిజి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాట్లాడారు. కందుల మద్దతు ధర 7550 రూపాయలతో ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తుందని రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు.గతంలో వడ్లు , పత్తి ,సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించామని వడ్ల కొనుగోలు చేసిన 48 గంటలలో పేమెంట్ చేశామని తెలిపారు.సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం. జనవరి 26 నుండి వ్యవసాయ యోగ్యమైన భూములు రైతు భరోసా ఇస్తున్నామని రైతు భరోసా 12 వేలకు పెంచామన్నారు.భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేలు ఇస్తున్నామని అన్నారు..ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు.కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు.పేర్ల మార్పిడి చేసుకోవాలనుకునే వారు చేసుకోవచ్చన్నారు.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం..త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ పర్యటించి అయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు ,సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య ఇతర అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎందుకీ జాప్యం?

- బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ఏర్పాటులో నిర్లక్ష్యం
- పాలకవర్గం ఏర్పాటైనా జరగని ప్రమాణ స్వీకారం



**గుమ్మడిదల, జనవరి 17 సిరి న్యూస్ :** శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి గాంచిన గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం తేదీ ఖరారులో జాప్యం జరుగుతుంది. ప్రభుత్వం అధికారంలోకి రావాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినది. అయినప్పటికీ బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతుంది. చైర్మన్ తోపాటు పాలకవర్గమును ఏర్పాటు చేసినప్పటికీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నుండి అధికారికంగా పాలకవర్గం ఎంపిక చేసినట్లు ఆదేశాలు అందలేవు. చాలా రోజులుగా ఆలయ కమిటీ లేకపోవడం అభివృద్ధికి నోచుకోకపోవడం జరుగుతుంది. పాలకవర్గం తేదీలను ప్రకటించి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని భక్తులు, పార్టీ నాయకులు కోరుతున్నారు.

# పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

- సర్వేలో తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలి
- ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలి
- అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీచేసిన కలెక్టర్



**సంగారెడ్డి, జనవరి 17 ( సిరి న్యూస్ )** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారుల ను ఆదేశించారు . ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు . ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు.సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలి.ఇందిరమ్మ ఇళ్లు పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు . సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు . కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు , తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత తదితరులు ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



- అక్రమంగా పెత్తందారులకు కట్టబెట్టాలని చూస్తే ఊరుకోం
- కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇవ్వాలని చూస్తుంది
- వెంటనే సంబంధిత ప్రొసీడింగ్స్ ని ఆపాలి
- ఇందులో పోలీసులకు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది
- గోడలను తొలగించి భూములను పునరుద్దరించాలి
- మెదక్ ఎంపీ రఘునందర్ రావు డిమాండ్

# గిరిజనులకే భూములు దక్కాలి

## ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములు లాక్కుంటారా

**రామచంద్రపురం, జనవరి 17 సిరి న్యూస్:** ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకే వెలిమెల సరిహద్దు భూములు దక్కాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులోని వివాదాస్పద భూముల వద్ద వెలిమెల, కొండకల్ తండా వాసులతో కలిసి శుక్రవారం ఆయన ఆందోళన నిర్వహించారు. అనంతరం బాధితులతో కలిసి రోడ్డుపై బైఠాయించి సంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్కడికి రావాల్సిందేనని పట్టుబట్టారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ అమాయక గిరిజనులు సాగు చేసుకుంటున్న బిల్లా దాఖలు భూములను అక్రమ పద్దతిలో పెత్తందారులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కాస్తు చేసుకుంటున్న తండా రైతులను కాదని పెట్టుబడిదారులకు భూములను అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెంటనే సంబంధిత ప్రొసీడింగ్స్‌ని ఆపాలని డిమాండ్ చేశారు. పోలీసులు, బౌన్సర్లను పెట్టి కట్టిన గోడలను అధికారులే దగ్గరుండి తొలగించాలని లేదంటే గ్రామస్తులతో కలిసి గోడలు నేలమట్టం చేయడం పెద్ద పనేమి కాదని హెచ్చరించారు. పేదల భూముల విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియకుండానే డీజీపీ, ఇంటలిజెన్స్ ఐజీ దొంగలకు సద్ది కట్టాలని చూస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసులు జోక్యం చేసుకోకూడదనే హైకోర్టు ఆదేశాలున్నా పెత్తందారులకు లబ్ది చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గు చేటని మండిపడ్డారు. వెంటనే గోడలు తొలగించి భూములను పునరుద్దరించకపోతే పేద రైతులు చట్టాన్ని తీసుకోవాల్సి వస్తుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అక్రమ లేఆఫ్‌ను వెంటనే ఎత్తివేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

**సంగారెడ్డి, జనవరి 17 (సిరి న్యూస్)** యుబి కంపెనీ ప్రకటించిన అక్రమ లేఆఫ్ వెంటనే ఎత్తువేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో యు వి కంపెనీ కార్మికులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, చుక్క రాములు మాట్లాడుతూ కార్మికుల ఉపాధిని దెబ్బతీసే ప్రభుత్వ చర్యలు ఉపసంహరించుకోవాలని వెంటనే యుబీ కంపెనీని తెరిపించాలని, కార్మికుల ఉద్యోగ భద్రత కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి, సాయిలు, సిఐటియు, జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శి బాగా రెడ్డి, మరియు యూనియన్ నాయకులు, కొండల్ రెడ్డి, ప్రవీణ్, సురేష్, తో పాటు కంపెనీ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# కొడుకును చంపిన తండ్రి అరెస్టు, రిమాండ్

**మనోహరాబాద్, జనవరి 17. సిరి న్యూస్** కొడుకును చంపిన తండ్రిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ లు తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో మాదాసు శ్రీకాంత్ 29 ప్రతిరోజు తప్ప తాగి వచ్చి తల్లిదండ్రులను వేధిస్తుండేవాడని తెలిపారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు శ్రీకాంత్ తాగి వచ్చి తండ్రితో గొడవ పడుతూ చంపేస్తానని హెచ్చరించాడు. ఈ క్రమంలో రాత్రి శ్రీకాంత్ నిద్రిస్తుండగా విసుగు చెందిన తండ్రి దుర్గయ్య కొడుకు ప్రవర్తన నచ్చగా రాత్రి 12 గంటలకు కత్తితో దాడి చేసి చంపేశాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ రంగకృష్ణ, ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**కొల్చారం, జనవరి 17 సిరి న్యూస్** ఇంట్లో గొడవ పడి ఉరివేసుకొని యువకుడుమృతి చెందిన సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది, గ్రామస్తులు, పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఎంబరి లక్ష్మణ్ (23) హైదరాబాదులో కారు డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని నెలల క్రితం తన చెల్లి పెళ్లి కోసం అప్పులు కావడంతో మృతుడి అమ్మ మల్లమ్మ రెండు గంటల వ్యవసాయ భూమి అమ్మి అప్పులు తీర్చాలనుకుంది. కానీ, కొడుకు నాకు కారు కావాలని గొడవ పడ్డాడు. అందుకు అంగీకరించకపోవడంతో రాత్రి అందరూ పడుకున్న తరువాత ఇంట్లో దూలానికి ఊరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్ధరాత్రి తల్లి చూసేసరికి కొడుకు మృతి చెందియున్నాడు. తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో తనే పనులకెళుతూ కూతురును,కొడుకును పోషిస్తుంది. స్థానికులు గ్రామస్తులు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ గౌస్ పంచనామ నిర్వహించారు. మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.